

# భామా కలాపం

"గృహమేకదా స్వర్గసీ....మా...." అంటూ పాడుతూ పుస్తకం తిరగేస్తున్నా నేను. "ఒసేవ్. నువ్వాపాట పాడితే తంతాను. 'గృహమేకదా నరక సీమా' అను'' అంటూ ఉసూరుమంది మా మిత్రురాలు.

పెళ్ళయి ఏడాదేనా కాలేదు. ఇదేమిటా యిలా అంటోంది. అనుకొని "ఏమయింది నీకు" అన్నా గంభీరంగా.

"ఏమవడ మేవిటి? పొద్దుటినుంచి సాయంత్రం, రాత్రిదాకా అన్ని వస్తువులూ అందించలేక ఛస్తున్నాను ఆయనగారికి. ఇంకా ఏదో కనపడలేదంటూనే వుంటా రాయన" అంది.

ఇదేనండీ, కొందరు ఆడవాళ్లతో వచ్చిన చిక్కు. ఆయన యిలా అంటారు అలా అంటారు అంటూ మొదలెడతారేకాని. అది సబబా, కాదా అనే సంగతి చూడరు సరి కదా, ప్రయత్నించరు. అసలు మగవారికి కావలసిన వేముంటాయి చెప్పండి? ఆఫీను కెళ్ళేముందు దువ్వుకోటానికి దువ్వెన. అద్దం. వేసుకునే వాళ్ళకయితే పౌడరు డబ్బా. హెయిరాయిలు. ఇంతేగా? దీనికే ముంది చెప్పండి? పొదుపు అంటూ కూర్చోక రెండు దువ్వెనలు కొనండి. ఒకటి మీకు, పిల్లలకూ. ఒకటి ఆయనకి. ఇక పౌడరు. ఒకడబ్బాకొని పెళ్ళిలో మీ కెవరేనా ప్రెజెంట్ చేసిన వెండి. స్టీలు. లేక

రత్నా మహీధర్

అట్టి పౌడర్‌డబ్బాలో సగంపోసి మీరుంచు కొని, మిగతాది ఆయన కిచ్చేయండి. అలాగే తలనూనె. ఎలాగూ ఆయనగారు ఆఫీసుకెళ్ళేదాకా మీరు తలదువ్వుకోరుకదా. పోతే, ఇవన్నీ డ్రెస్సింగుటేబిల్‌ఉంటే వేరేవేరే అమర్చండి. లేదా ఈ రోజులలో గోడకికొట్టే బ్రాకెట్లు చవగ్గా వస్తున్నాయి. దానిమీద ఆయన వస్తువులన్నీ వేరే అమర్చండి. ఇక ఆయన మీజోలికి వస్తా రేమో చూడండి.

• • •

మా మావయ్య ఒకాయన వున్నాడు. ఆయనగారు స్నానంచేసి వచ్చి "బనీను" అంటాడు చేతులు రెండూ పక్షిరెక్కలల్లే పెట్టి. ఆ బనీను కావ్వుంటే నడిచి. లేక

స్వగతము

ఎగిరివచ్చి ఆయన చేతులో పడాల్సిందే. లేకపోతే నానాగందరగోళం అయిపోతుందా రోజు. స్థూలకాయమేమో కిందనున్నా వంగి తీసుకోలేడు పాపం. ఇలాంటివాళ్ళకల్లా ఒకటేమందు. ఎదురుగా ఓస్టాండుకొట్టి దాని మీద అన్నిబట్టలూ పడేస్తే సరి. అడగరు. అడిగితే "అదిగో స్టాండుమీద యెదురుగ్గా ఉంది" అనేయొచ్చును.




మనలో మనమాట. మగాళ్ళు చాలా గడుసువాళ్ళు కారుస్మండీ! ఊరికేనే వాళ్ళకేదో పవరుందను కుంటారుపాపం. కావ లిస్తే మాపక్కింటి పిన్ని గారిని చూడండి. ఆయన ఆవిడమీద లెక్కలేనంత అథార్టీ చెలాయిస్తాడు. ఇలాగ అలాగ అంటూ సాధిస్తాడు. కానీ ఆవిడ యివేమీ పట్టించుకోదు. పైగా ఆయనలా అంటు న్నప్పుడుఏదోసందర్భం చేసుకొని "మీరు చాలా మంచివారండీ అందరిలా కాదు" అనేస్తుందావిడ. దాంతో, సరి ఆయన కోపం.

అవునుమరి. పొగడ్తకు లొంగని వారుంటారా? పరమరహస్యం చెబుతా ను. ఎవరికీ చెప్పకండేం? "పతిదేవుడు" అని పిలుపు

కన్నారు ? 'భర్తను దేవుడిలా పూజిం చండి' అని ఎందుకన్నారనుకున్నారు ? దేవుడినేమని పూజిస్తారు మీరు ? 'నువ్వింత వాడివి, అంతవాడివి, వీడినిరక్షించావు, వాడిని శిక్షించావు' అంటూ ఆకాశానికెత్తేస్తూనేకద ! అలాగే మీవారినికూడా శాస్త్ర పొగడ్తలపాలు యెక్కువచేసి చూడండి. దేవుడు వరాలిస్తాడో లేదోకానీ ఈయన గారుమాత్రం 'ఐస్' అవక తప్పదు.

"పుల్లమ్మగారి భర్త అలాటి చీర కొన్నాడు. ఎల్లమ్మగారి ఆయన ఆ జాకెట్ పీస్ కొన్నాడు" అంటూ చాటుమాటు దండయాత్ర మొదలెట్టకండి. ప్రమాదం. ఉన్నదున్నట్టు అనేయటమే ఆడ లక్షణం. "ఆచీర బావుంది. కొనుక్కోవాలి" అనండి. వీలయితే యీసారి కొనుక్కో అంటారు. లేదా ఎప్పుడో తనేకొని తెచ్చేస్తారు. అలా గని ప్రతిసారి చీరలు కావాలనో, ఇంకేదో కావాలనో వేధించడం కూడా మంచి అల వాటుకాదు.

• • •

ఇలా అప్పుడప్పుడు చేసి చూడండి. ఫలితాలెంత బావుంటాయో మీకే తెలుస్తుంది. ఆయన పుట్టినరోజునాడు మీరే ఆయనకే దేనా కొనివ్వండి. చక్కటి బాల్‌పెన్ కానీ, లేక అందమైన పేపర్ వెయిట్ కానీ, సిగ రెట్లు త్రాగేవారికి సిగరెట్ కేస్ — ఇదేదీ కాకపోతే, నాజూకైన నెక్‌టైపిన్ ప్రెజెంట్ చేస్తే సరి. డబ్బో అంటారా? మీరు మరీను, ఉద్యోగం చేసేవారయితే బాధలేదు. లేదూ, మీవాళ్ళిచ్చిందానితో, అదీకాకపోతే, ఓనెల ముందునుంచీ తంటాలుపడి, సేవ్‌చెయ్యండి ఇలాటి చిన్నవిషయాలే యెంతో ఆనందా న్నిస్తాయి.

'ఆడవాళ్ళు ఆవిలతూకారు', అంటూ గంభీరమైన ఉపన్యాసాలివ్వకండి. ఉపన్యా



"సుశీ—"
"ఏమిటి మోహన్"
"నన్ను...."
"ఊఁ....నిన్ను"
"నన్ను, నన్ను - పెళ్ళి చేసు కొంటావా ?"
"ఊఁ...."
"............"
"మాట్లాడవేం మోహన్"
"ఏం లేదు సుశీ ఇప్పటికే అధిక ప్రసంగం చేశా."

---

సాలవల్ల సత్ఫలితాలు రావని మన నాయకుల ధర్మమా అని మనకందరికీ తెలిసిందే. అంచేత మాట పారేసుకోక చేతలవల్లే చూపించండి.

ఇంకో ముఖ్యవిషయం. ప్రతి పని లోనూ మన జోక్యం ఉండకూడదు. అసలు కల్పించుకోకండి. చాలామంది అదికావాలా, యిది కావాలా ? నన్నడగలేకపోయారా? అంటూంటారు. అభిమానానికల్లా మూలం ఆధారపడేట్టు చేయటంకాదు, అంతవరకూ హాస్టల్సులోనూ, రూమ్సులో ఉన్న మగాళ్ళు ఆడవాళ్ళురాగానే ఏదీ చేసుకోడంరాని వాళ్ళలా తయారవటం మనమూలాన్నేకదా మరి !

• • •






మా మిత్రురాలు ఈ రోజుల్లోకూడా "మీ పాద దాసి" అంటూ ఉత్తరాలు రాస్తుం దట. భార్య అంటే భరింపబడేది. ఆ బరువు మోసేవాడికే తెలుస్తుందిఅని అనిపించేట్టు చేసేవి ఈ విధమైన రాతలు, మాటలేనండీ.

అంతవరకూ పెళ్లో అంటూ వాపోయే వారు అది కాంగానే అంతరిక్షాని కెక్కా రంటే కారకులం మనమేకదా.

ఎప్పుడూ "మహాప్రభో సంసారసాగరం ఈదలేక ఛస్తున్నా" అంటూఉంటే మనకి. చూసేవాళ్ళకీకూడా బాగుండదు. అవలీలగా హనుమంతుడు వారధి దాటేస్తున్నట్టు కనపడ్డం నేర్చుకోవాలి.

• • •

అవును మరి. దేశానికి ప్రధానమంత్రి లాంటిది యింటికి గృహిణి. అన్నిటినీ చక్కగా మలచుకోటంలోనే ఉంది ప్రజ్ఞ. అప్పుడే "గృహమేకదా స్వర్గసీమా" అంటూ మీ రొక్కరే కాక మీవారితోసహా డ్యూయెట్ పాడొచ్చు. □□□